## రత్నమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాలగుండ్ల



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

**గోరంట్ల,జూలై 25,(ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కమ్మువారిపల్లి పంచాయతీ ఎర్రయ్యగారి పల్లిలో ప్రజా శక్తి పాత్రికేయుడు నరసారెడ్డి మాతృ మూర్తి రత్నమ్మ అనారోగ్యంతో మృతి చెందగా,విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం రత్నమ్మ మృతదేహానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగా రత్నమ్మ మృతదేహానికి సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి,స్థానిక సర్పంచ్ శివమణి,సరోజ నాగేనాయక్, అశ్వర్థరెడ్డి,ప్రజా ప్రతి నిధులు,గోరంట్ల మండల పాత్రికేయులు నివాళులు అర్పిస్తూ కుటుంబ ఔభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.

## మల్లాపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం



సర్టిఫికెట్లను అందిస్తున్న దృశ్యం

**గోరంట్ల,జూలై 25,(ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మల్లాపల్లిలో తహశీల్దార్ రంగనాయకులు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి వద్దకే వాలంటీరు ద్వారా 1 రకాల సేవలను ఉచితంగా అందిస్తుంద ని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంటిడిఓ రఘునాథ్ గుప్తా,మండల అగ్రి అడ్వైజర్ కమిటీ మెంబర్ పాటూరి లక్ష్మిరెడ్డి,సర్పంచ్ శివానంద,పంచాయతీ కన్వీనర్ మల్లికార్జున,ఎంపిటిసి మాబూ సాబ్,నాయకులు,కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేయండి మరోకరికి కంటి వెలుగును ప్రసాదించండి




మాట్లాడుతున్న దృశ్యం

**ధర్మవరం,జూలై 25,(ప్రభాతవార్త:**

నేత్రదానం చేసి మరో ఇరువురికి కంటి వెలుగును ప్రసాదించే అవకాశం ఉందని యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు వై.కె. శ్రీనివాసులు, కార్య దర్శి సుంకుసుకుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన వారు నేత్రదానలు చేస్తే మరో ఇద్దరికి ప్రపంచంలో కంటి వెలుగును ప్రసాదించిన వారు అవుతారని తెలిపారు.గత పది సంవత్సరాలుగా తాము 200 మందితో నేత్రధానాన్ని స్వీకరించి,వారం రోజుల లోపునే మరో ఇరువురికి అమర్చి,కంటి వెలుగును ప్రసాదించడం మా కెంతోసంతోషంగా ఉందని తెలిపారు.కుటుంబంలో ఎవరైన మృతిచెందితే ఎనిమిది గంటల లోపు మాకు సమాచారాన్ని ఇస్తే నేత్రాలను స్వీకరిస్తామని తెలిపారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9441184004,9396780147 సంప్రదించండి

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**కనగానపల్లి, జులై 25 ప్రభాతవార్త**



మృతి చెందిన గవ్వల బంధక్క

రోడ్డు ప్రమాదంలో గవ్వల బంధక్క(58) రడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన మృతురాలు కూలీ పని ముగించుకుని మండల కేంద్రంలోని చెరువు కట్ట వద్ద రోడ్డు దాటుతుండగా అదే గ్రామానికి చెందిన యువకుడు మోటారు బైక్‌లో అతివేగంతో నడపడంతో రోడ్డు దాటుతున్న ఆమెను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త గవ్వల కాటమయ్య, మ ఉగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరందరికీ పెళ్లిల్లు అయ్యాయి. ఎస్సై హనుమంతరెడ్డి ప్రమాద స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని పోస్టు మార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గణేమోరుబాగలులో జగనన్న సురక్షా కార్యక్రమం




సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

**గుడిబండ, జులై 25 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గణేమోరుబాగలు గ్రామ పంచాయితీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్షా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపిడిఓ రామారావు, తహశీల్దారు నాగభూషణం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగభూషణం, ఈఓఆర్డి నాగరాజు నాయక్, సర్పంచు నారాయణప్ప, గ్రామ పంచాయితీ కార్యదర్శి దాదా కలందర్, గృహ సారథులు, గ్రామ వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంకల్పం గొప్పదైనప్పుడు లక్ష్యం ఎంత పెద్దదైనా చాలా చిన్నదవుతుంది

- ప్రత్యక్ష నిదర్శనం డా.సాకే భారతి



సాకే భారతిని సన్మానిస్తున్న దృశ్యం

**పెనుకొండ, జులై 25 ప్రభాతవార్త**

సంకల్పం గొప్పదైనప్పుడు సాధించాలనుకున్న లక్ష్యం ఎంత పెద్దదైనా చిన్నది అవుతుందని లాయర్ శివరామకృష్ణ అన్నారు. మంగళవారం పేదరికంతో పుట్టి పట్టుదలతో డాక్టరేట్ సాధించిన సాకే భారతిని శివరామకృష్ణ అన్నారు. మంగళవారం పేదరికంతో పుట్టి పట్టుదలతో డాక్టరేట్ సాధించిన సాకే భారతిని శివరామకృష్ణ తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ తనకు చదువుల పట్ల ఉన్న మక్కువతో పట్టుదలతో విద్యను అభ్యసించడం గొప్ప విషయమన్నారు. రోజు కూలీపని చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ తన అనుకున్న లక్ష్యాన్ని సాధజంచాలనే దృఢ సంకల్పంతో భారతీని గొప్ప స్థాయికి తీసుకెళ్లిందన్నారు. ప్రొఫెసర్ ఇచ్చిన ప్రోత్సాహంతో కెమిస్ట్రీలో డాక్టరేట్ అందుకున్న డాక్టర్ సాకే భారతి నేటి యువతకు ఆదర ్శంగా నిలుస్తుందన్నారు. పేదరికంలో ఉండి చేరుకున్న భారతికి ఉడతా భక్తిగా ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. పట్టుచీర రూ.10వేలు నగదు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార , కొల్లప్ప, సూరి, టెంపో శీనా తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకోట్లలో సచివాలయం ప్రారంభం




జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిమర్రి, జులై 25 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అనుకూలంగా ఉండటానికే గ్రామీణ సచివాలయాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దకోట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో తమ వ్యవసాయ పనులు, ఇతరాత్ర పనులు చూసుకుని అలసి పోయిన రైతులకు తాడిమర్రికి వెళ్లాల్సిన అవసరం లేకుండా అదే ఊరిలోనే పౌర సేవలు పొంద వచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా దాదాపు 70 రకాల ప్రజా ఉపయోగ కరమైన పథకాలను ఇక్కడ ఉచితంగా పొందవచ్చునని, మరికొన్నింటినీ నామమాత్రపు రుసుము చెల్లించి పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలక్ష్మి, జడ్పిటిసి సావిత్రి భాస్కర్‌రెడ్డి, పెద్దకోట్ల సర్పంచు వెంకటవర్మ, ఎంపిటిసిల సచివాలయాల కన్వీనర్ సాయినాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ బెల్దారి రామాంజినేయులు, చిలకొండాయిపల్లి మాజీ సర్పంచు అశ్వర్థ, మండల ప్రత్యేక అధికారి డ్వామా పీడి రామాంజినేయులు, తహశీల్దారు నాగరాజు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, ఉపాధిహామీ సిబ్బంది చిల్లకొండాయిపల్లి, పెద్దకోట్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగనన్న సురక్ష సర్టిఫికెట్లు లబ్దిదారులకు అందజేశారు.

## దోమ పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోండి

-రాకెట్లలో డెంగ్యూ నివారణ మాసోత్సవాలు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ

**ఉరవకొండ, జూలై 25 ప్రభాతవార్త**

దోమ పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ సూచించారు. డెంగ్యూ నివారణ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం రాకెట్లలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా పగటిపూట కుట్టే టైగర్ దోమవల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని డెంగ్యూ జ్వరం వస్తే తలనొప్పి, వొళ్ళు, కీళ్ళు, కండరాల నొప్పులు, కంటిలోపల ఎర్రగా మారి కనుగుడ్డు అటూఇటూ తిప్పలేకోవడం లాంటి లక్షణాలతో బాధపడతారన్నారు. దోమ నీటిలో గుడ్లు పెట్టి అభివృద్ధి చెందుతాయి కాబట్టి ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని ఇంట్లోని నీటిని నిల్వచేసే పాత్రలు, డ్రబ్బులను శుభ్రంచేసి ఎండలో ఆరబెట్టాలన్నారు. డెంగ్యూ జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. ఈక్రమంలోనే గ్రామంలో జరుగుతున్న అసంక్రమిత, సంక్రమిత వ్యాధుల సర్వే స్పెషల్ డ్రైవ్‌ను పర్యవేక్షించాల న్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, సచివాలయ ఏఎన్ఎం పద్మావతి, సీఓ భగవాన్‌దాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై నోటికి వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే తరిమి కొడతారు

- జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకో
- జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య

**అనంతపురం అర్బన్, జులై 25 ప్రభాతవార్త**



జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ పబ్లిక్ మీటింగ్ పెట్టుకున్న వైసీపీ ప్రభుత్వం జగన్‌రెడ్డి మెప్పు కోసం వైసీపీ నాయకులు ప్రతిపక్ష నాయకులపై నోటికి వచ్చినట్లుమాట్లాడుతున్నారని జోగి రమేష్ ఒక గజ్జి కుక్క మాదిరి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శించడం పట్ల మంత్రిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పబ్లిక్ మీటింగ్‌లో ప్రభుత్వం చేసినటువంటి ఈ పాలసీలను చెప్పలేక వారాహి ద్వారా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల మధ్య తిరుగుతూ ప్రజలను చైతన్య పరుస్తూ ఉంటే వైసీపీ ప్రభుత్వ పునాదులు కదులుతాయి అన్న ఉద్దేశ్యంతో జోగి రమేష్ గజ్జి కుక్క మాదిరి మాట్లాడుతున్నారని అన్నారు.

## మానవ మృగాలను తక్షణమే ఉరితీయాలి

- సిపిఐ నాయకుల డిమాండ్



నిరసన తెలియజేస్తున్న సిపిఐ నాయకులు

**రాప్తాడు, జులై 25 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.పద్మావతి మాట్లాడుతూ.. మణిపూర్ ముగ్గురు గిరిజన మహిళలను అమానుషంగా నగ్నంగా ఊరేగించిన అత్యాచారం చేసిన మానవ ఉన్మాదులను ఉరితీయాలని, మణిపూర్ ఘటన యావత్ భారతదేశం ఉలిక్కిపడేలా చేసిందని మహిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రంలోని నరేంద్రమోదీ వత్తాసు పలుకుతున్నారు. గత మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రం మారణ హోమం జరుగుతున్నా నరేంద్రమోదీ చూసిచూడనట్లు వ్యవహరిస్తూ విదేశాలు తిరుగుతున్నారని ఈ హింసలో వందలాది మంది మరణించగా వేలాది మంది నిరాశ్రయులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎం.చలపతి, సిపిఐ నాయకులు ఎస్.బాషా, మౌలాలి, నారాయణస్వామి, బ్రహ్మయ్య, గౌస్‌పీరా, శేషమ్మదేవి, తులసమ్మ, ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

## అండర్-19 ఇంటర్ డిస్ట్రిక్ టోర్నమెంట్ అనంతపురం విజేత

- ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి





అర్జున్ టెండూల్కర్ , విజేతగా నిలచిన జట్టు

**అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 25,(ప్రభాతవార్త:**

కడపలో జరిగిన ఏసిఏ సౌత్ జోన్ సీనియర్ అండర్ -19 ఇంటర్ డిస్ట్రిక్ క్రికెట్ టోర్నమెంట్‌లో అనంతపురం జట్టు విజేతగా నిలచింది.అర్జున్ టెండూల్కర్ గత మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించాడు.అరు జ్న టెండూల్కర్ 7 ఇన్నింగ్స్‌లలో 670 పరుగులు,మూడు సెంచరీలు,రెండు హాఫ్ సెంచరీలు చేశాడు.టి.ప్రదీప్ రెడ్డి 27 వికెట్లు తీసి ఆంధ్రలో అత్యధిక వికెట్లు తీశాడు.అనంతపురం జట్టుకు మరియు కోచ్ అశోక్‌కు అభినందనలు తెలిపారు.అర్జున్ టెండూల్కర్,టి.ప్రదీప్‌రెడ్డి, బి.ప్రశాంత్,కె.హెచ్, వీరారెడ్డి, జయంత్ కృష్ణ,ఎం,కె,లోహిత్ సాయి కిషోర్,లీలా సాయి మరియు ఇతర క్రీడాకారులు జట్టు విజేతగా నిలిచారు.

## సీజనల్ వ్యాదులు ప్రబలకుండా జాగ్రతలు తీసుకోవాలి ఎంపీడిఒ



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంపిడిఒ విజయభాస్కర్

**బుక్కరాయసముద్రం జూలై 25 ప్రభాతవార్త**

వర్షలు అధికంగా కురవడంతో గ్రామాల్లో ముందస్తుగా పారిశుధ్యం పనులు చేపట్టాలని ఎంపిడిఒ విజయభాస్కర్ అన్నారు. మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యలయంలో తహశీల్దార్ రమాదేవి,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, హౌసింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు గ్రామాల్లో డ్రైనేజులు శుబ్రంగ ఉంచాలన్నారు. మురికి గుంటలు లేకుండచూడాలన్నారు.గ్రామాల్లో అనారోగ్య సమస్యలుబగుర్తించి సంబందిత అదికారులకు తెలియజేయాలన్నారు.వాటితోపాటు జగనన్న కాలనిల్లో గృహనిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు.పూర్తిఅయిన గృహాలకు బిల్లులు మంజూరుచేయాలని సంబందిత అదికారులను ఆదేశించారు.బూత్ లెవెల్ ఆఫీసర్లుగా విదులు నిర్వహిస్తున్న సిబ్బంది గ్రామాల్లో వెరిఫికేషన్‌చేయాలని ఆదేశించారు.

## మహాశక్తి పథకం మహిళలకు బాసట

**ఓబుళదేవరచెరువు, జూలై 25, ప్రభాతవార్త**

మహానాడు వేదికగా టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకం మహిళలకు బాసటగా నిలుస్తుందని టిడిపి నాయకులు ప్రజలకు వివరించారు. మహాశక్తి చైతన్య రథయాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని తంగేడుకుంటలో కన్వీనర్ జయచంద్ర, సర్పంచ్ రేణుకాబాయి, మహిళా నాయకురాలు మస్తానమ్మ, మాధవి, లావణ్య, రాధమ్మ, చెన్నక్రిష్ణమ్మ, కుమారి, భాగ్యమ్మ, అఖిలా, పాలమ్మ, టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి మహాశక్తి పథకం కరప్రతాలను అందించారు. మహాశక్తి పథకం మహిళలకు బాసటగా నిలుస్తుందని ప్రధానంగా ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, జిల్లా పరిధిలో ఆర్టీసి బస్సుల్లో ఉచిత పయాణం, 18 ఏళ్ల నిండిన మహిళలకు స్త్రీనిధి ద్వారా రూ 15 వేలు, తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతున్నా వారందరికి రూ 15 వేలు, నిరుద్యోగులకు రూ 3 వేలు నిరుద్యోగ భృతి అందిస్తామని చంద్రబాబు హమీ ఇచ్చారన్నారు. అంతే కాకుండా పేదలను సంపన్నులను చేసే లక్ష్యంతో పూర్ టు రిచ్, బిసిలకు రక్షణ చట్టం, ఇంటింటికి మంచి నీరు, అన్నదాతను అదుకునేందుకు రూ 20 వేల ఆర్థిక సాయం, యువగళం పథకం ద్వారా యువతకు 20 లక్షల ఉద్యోగాలు, యువగళం నిధి కింద నిరుద్యోగ యువతకు నెలకు రూ 3 వేలు అందచేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక చేత్తో బటన్ నొక్కుతూ మరో చేత్తో ధరలను పెంచి లాగేసుకుంటున్నాడన్నారు. నిత్యావసర సరుకులు, కూరగాయలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, వంట నూనెలు, విద్యుత్ చార్జీలు, బస్ చార్జీలు పెంచి ప్రజల నడ్డివిరుస్తున్నారన్నారు. 2024లో జగన్ ఇంటికి పంపితేనే రా ష్ట్రం బాగుపడుతుందని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్, మైనార్టీ సెల్ నాయకులు ఆరీఫ్‌ఖాన్, ఇర్షాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాదీ నాగరాజు, బిల్లూరి శ్రీనివాసులు, షానవాజ్, రఫీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



మహాశక్తి పథకం కరపత్రాలను ప్రదర్శిస్తున్న టిడిపి శ్రేణులు

## గ్రామాల్లోనే ప్రజలకు ప్రభుత్వ సేవలు

- సచివాలయంను ప్రారంభించిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి



నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**కనగానపల్లి, జులై 25 ప్రభాతవార్త**

జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ప్రజలకు గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందించే విధంగా గ్రామ సచివలయ వ్యవస్థ తీసుకొచ్చారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని భానుకోట గ్రామంలో మంగళవారం 40 లక్షల రూపాయ లతో నిర్మించిన నూతన సచివలయ భవనాన్ని ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో మండల కేంద్రాలకు వెళ్లి ప్రజలు ఇబ్బంది పడే వారని ఇప్పుడు అలా కాకుండా గ్రామంలోని ప్రజలు పని చేసుకుంటూ గ్రామాల్లోని సచివాలయం నిర్మించి ప్రభుత్వ సేవలు అందించడం దేశంలోనే ఇటువంటి వ్యవస్థ ఎక్కడా లేదని ఈ ఆలోచన విధానం మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేశారని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి అన్నారు. అంతకు ముందు మద్దెల చెరువులో జగనన్న సురక్షలో పాల్గొని మాట్లాడుతూ.. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వంద శాతం ప్రభుత్వ పతకాలు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఈ కార్యక్రమం ఎంతో మంది లబ్దిదారులకు ఉపయోగపడిందని అలాగే ప్రభుత్వ 11 రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మామిళ్ళపల్లి అమర్‌నాథ్‌రెడ్డి, జడ్పిటిసి మారుతి ప్రసాద్, ఎంపిడిఓ అలివేలమ్మ, ఈఓఆర్డి అనిల్‌కుమార్, ఎంఈఓ అరుణమ్మ, హౌసింగ్ ఏఈ చిరంజీవి, హౌసింగ్ వర్క్ ఇన్స్‌పెక్టర్ షకీల్, అగ్రికల్చర్ ఏవో కృష్ణకుమారి, మండల నాయకులు గంగుల సుధీర్‌రెడ్డి, ఎంపిటిసి పూజారి రత్నమ్మ, చిన్న చెరువన్న, సర్పంచులు నామాల పద్మావతి, నారాయణరెడ్డి, బాలరాజు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉలిక్కిపడ్డ వెంకటాంపల్లి పెద్ద తండా..!

- గ్యాస్ సిలెండర్ పేలి నలుగురు మహిళలకు తీవ్ర గాయాలు
- గాయపడ్డ నలుగురి పరిస్థితి ఆందోళనకరం, జిల్లా కేంద్రానికి తరలింపు



తీవ్రంగా గాయపడిన ఆర్.సరోజ



తీవ్రంగా గాయపడిన ఆర్.మాధవి



తీవ్రంగా గాయపడిన ఎస్.సరోజ



తీవ్రంగా గాయపడిన ఆర్.దేవమ్మ



సిలెండర్ పేలడంతో ఇంటినిండా పడ్డ శిథిలాలు

**ఉరవకొండ, జూలై 25 ప్రభాతవార్త :** ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని వెంకటాంపల్లి పెద్దతండా (రూపానాయక్ తండా) గ్రామంలోని ఆర్డీటీ కాలనీలో మంగళవారం రాత్రి ఇంట్లో సిలెండర్ పేలడంతో నలుగురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు మొత్తం ధ్వంసంకాగా ఘటనతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. బాధితుల బంధువుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే... వ్యవసాయ కూలీ ఆర్.సరోజ (భర్త లేట్ తిరుపాల్‌నాయక్) ఇంట్లో వంట చేస్తున్న సమయంలో వంట గ్యాస్ సిలెండర్ ఖాళీ కావడంతో పక్కింట్లో ఉండే సమీప బంధువు ఎస్.సరోజ సిలెండర్‌ను మారుస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగి పేలుడు సంభవించించి ఇంటిపైకప్పు ధ్వసం కూలిపోగా పేలుడు ధాటికి మంటలు చెలరేగడంతో ఇంట్లోవున్న వారిరువురితోపాటు ఆర్.సరోజ కోడలు (నవీన్‌నాయక్ భార్య) నవ వధువు ఆర్.మాధవి, ఎస్.సరోజమ్మ తల్లి ఆర్.దేవమ్మ తీవ్రంగా గాయపడ్డారు. సిలెండర్ పేలిన వెంటనే ఊళ్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో గంధరగోలం ఏర్పడింది. ఇంటినుండి గాయపడిన వారి అరుపులు, కేకలతో ఆ ప్రాంతం బీతావహంగా మారింది. కాలిన గాయాలతో ఇంటి పైకపు నుండి ఊడిపడ్డ శిథిలాల కింద ఇరుక్కుపోయిన వారిని స్థానికులు అతికష్టంమీద బయటకు తీసి ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి, ఒక ప్రైవేటు ఆసుపత్రికి 108, ఇరతత్రా వాహనాల్లో తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకున్న రూరల్ సీఐ బి.శేఖర్ ఘటనపై ఆరాతీశారు. టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్, సీనియర్ నాయకులు నాగేంద్ర ఆసుపత్రిలో గాయపడిన వారిని పరిశీలించిన వారి కుటుంబీకులను పరామర్శించారు.

## విద్యుత్ షాక్‌తో ఇద్దరికి అస్వస్థత

**ఉరవకొండ, జూలై 25 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ లక్ష్మినరసింహ కాలనీలో మంగళవారం రాత్రి విద్యుత్ షాక్‌తో ఆనందమ్మ అనే మహిళతోపాటు కౌసల్య అనే యువతి అస్వస్థతకు గురైంది. ఇంటి ముందు రేకుల షెడ్‌వద్ద బట్టలు ఆరేసే దండానికి ఇంటి సర్వీస్ వైర్ ద్వారా విద్యుత్ ప్రసరణ జరుగడంతో షాక్‌కు ఇరువురూ గురయ్యారు. దీంతో వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా చికిత్స అందిస్తున్నారు. షాక్ తగిలి అస్వస్థతకు గురైన వారిలో అనందమ్మ అనే మహిళ గర్భవతి కావడం విశేషం.

## మణిపూర్‌లో జరుగుతున్న ఘర్షణలు ఉన్మాద చర్యలు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, జూలై 25 ప్రభాతవార్త**



నిరసన తెలుపుతున్న దృశ్యం

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న ఘర్షణలు ఉన్మాద చర్యలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘర్షణలకు కేంద్ర ప్రభుత్వం తక్షణం ఆపాలంటూ అనంతపురం నగరంలోని క్లాక్ టవర్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. మణిపూర్‌లో ఇద్దరు అమ్మాయిలను నగ్నంగా బహిరంగ ప్రదేశాల్లో సభ్యసమాజం తలదించుకునేలా చేసిన ఉన్మాదులను కఠినంగా శిక్షించాలని, అక్కడ జరుగుతున్న ఘర్షణల వల్ల వందలాది మంది అమాయక ప్రజలు ప్రాణాలు పోగొట్టుకోవడం చాలా విచారకరమన్నారు. ప్రభుత్వం వీటిని అరికట్టాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు సంపత్‌కుమార్, జాతీయ జనరల్ సెక్రటరీ స్వప్న, జాతీయ కన్వీనర్ బుల్లెట్ రవి, రాజేశ్వరి, అనుపమ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెంగమేష్‌చౌదరి, రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మికాంత్, ఇతర జాతీయ, రా ష్ట్ర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

# సురక్షతో సంక్షేమం అమలులో అర్హులకు న్యాయం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి బగ్గిరి త్రివేణి

బత్తలపల్లి, జులై 25 ప్రభాతవార్త : వందల వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హులకు అన్యాయం జరగకుండా చూసేందుకు జగనన్న సురక్ష పథకం ఎంతో దోహద పడుతుందని ఎంపిపి బగ్గిరి త్రివేణి అన్నారు.


అర్హులకు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

మంగళవారం మండలంలోని మాల్యవంతం సచివాలయంలో జగనన్న సురక్ష గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత చూపించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం మేలు చేస్తుందన్నారు. అర్హత వుండి సరైన ధృవీకరణ పత్రాలు లేక పథకాలు అమలు కాని వారికి ఉచితంగా వారంలోపే ధృవీకరణపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. తద్వారా పథకాల అమలు పార్టీల కతీతంగా అందజేయవచ్చునన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ఈ నెలాఖరు వరకు కొనసాగుతుందని, అర్హులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 2,314 మందికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కారర్యక్రమంలో వైస్ ఎంపిపి సాకే పార్వతి, ఎంపిడిఓ సౌజన్యకుమారి, ఈఓఆర్డీ దివాకర్, సిఎస్‌డిటి శారద, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకటేషు, కార్యదర్శి గంగరత్నమ్మ, విఆర్‌ఓ మణికుమార్, వైకాపా నాయకులు డీలర్ ఆదెప్ప, బోయపాటి సూరిలతో పాటు సచివాలయ ఉద్యోగులు, గృహసారదులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటరు నమోదు చేయండి


ఓటరు సర్వేను తనిఖీ చేస్తున్న తహశీల్దార్ యుగేశ్వరీదేవి

బత్తలపల్లి, జులై 25 ప్రభాతవార్త : మండలంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని బిఎల్‌ఓలు పారదర్శకంగా చేపట్టాలని తహశీల్దార్ యుగేశ్వరదేవి అన్నారు. మంగళవారం మండలంలో జరుగుతున్న ఓటరు నమోదు వెరిఫికేషన్ ప్రక్రియను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఓటరుగా 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలన్నారు. బిఎల్‌ఓలు ఓటరు నమోదులో ఎటువంటి తప్పులకు తావివ్వవద్దన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలు క్షుణ్ణంగా అడిగి తెలుసుకోవాలన్నారు. గ్రామాలలో లేని వారి పేర్లను ఓటరు జాబితా నుండి క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాతనే తొలగించాలన్నారు. ఆగష్టు 21వ తేదీ వరకు కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చునన్నారు. ఓటరులిస్టు సర్వేకు రాజకీయ నాయకులతో పాటు ప్రజలు సహకరించాలన్నారు. ఆమె వెంట విఆర్‌ఓలు రవికాంత్‌రెడ్డి, భరద్వాజనాయుడులు వున్నారు.

# ప్రతిపక్షాలను తిట్టేందుకు వందల కోట్లు ఖర్చుచేయాలా !?

- పవన్‌ను తిట్టనిదే నిద్రపట్టని వైసిపి నాయకులు
- జగన్‌ది రక్త చరిత్ర కలిగిన కుటుంబం
- చిలకం మధుసూధనరెడ్డి ఎద్దేవా


చిలకం మధుసూధనరెడ్డి

ధర్మవరం టౌన్, జులై 25 ప్రభాతవార్త : ప్రతిపక్షాలను తిట్టేందుకు వందల కోట్లు ప్రజా ధనం ఖర్చుచేసి బహిరంగసభలు నిర్వహించాలా అంటూ ధర్మవరం జనసేనాని చిలకం మధుసూధనరెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారిక సమావేశాలను సైతం ప్రతిపక్షాలను తిట్టేందుకే వినియోగించడం అవివేకమన్నారు. అమరావతిలో గృహనిర్మాలకు భూమిపూజ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో పాటు గృహనిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్ ప్రతిపక్షాలను ఆడిపోసుకున్న తీరుపై చిలకం ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం తన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ పనిగాపెట్టుకుని ప్రతిపక్ష నాయకులను తీవ్రమైన పదజాలంతో దూషించడం అనైతికమన్నారు. ముఖ్యమంత్రి మెప్పుకోసం మంత్రులు పవన్ కళ్యాణ్‌ను తిట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోందని వాపోయారు. బహిరంగసభ సాక్షిగా మంత్రి జోగి రమేష్ మాట్లాడిన తీరును ఆయన తీవ్రంగా పరిగణించారు. పిచ్చికుక్క కరచిన వాడిలా పిచ్చివాగుడు వాగాడని ఆయన దుయ్యబట్టారు. తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు జోగిరమేష్‌ను పిచ్చాసుపత్రిలో చేర్పడం ఖాయమన్నారు. పవన్‌పై అక్రమకేసులు పెట్టి బయపెట్టాలనుకుంటే కుదరదని, ఆ భయాలకు తమ పార్టీ కార్యకర్తలే భయపడరన్నారు. తమపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎందుకు భయపడతారని ఆయన ప్రశ్నించారు. జనసేన పార్టీ డ్రామా కంపెనీ కాదని, మహోన్నతమైన సిద్దాంతాలతో ఏర్పడిన బలీయమైన రాజకీయపార్టీ అని ఆయన అన్నారు. ఆ పార్టీలో పనిచేయడం తమకు గర్వంగా ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మాదిరీ పవన్ కళ్యాణ్ కుంభకోణాలు చేయరని, సిబిఐ కేసులు ఉండవన్నారు. వైసిపి ప్రభుత్వం మహిళలను ఆదుకోవడం ఎక్కడని, రాష్ట్రంలో గల్లంతైన 29 వేల మంది మహిళల మాటేమిటని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. జగన్‌కు ప్రజల టచింగ్ ఎలా ఉంటుందో వచ్చే ఎన్నికల్లో తెలుస్తుందని ఆయన తెలిపారు. మంత్రి రోజా మాటలను విన్న మహిళాలోకం అసహ్యించుకుంటోందని తెలిపారు. ఎంఎల్‌ఎలను, మంత్రులను హద్దులో పెట్టుకోవాలని, తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కక్ష తీర్చుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతిపక్షం వారిని తిట్టేందుకు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయవద్దని, ప్రజల హితం కోసం పనిచేయాలని ఆయన హితవు పలికారు.

# 24 గంటల్లో స్పందించకుంటే బార్ అండ్ రెస్టారెంటును ముట్టడిస్తాం..!

- పంచాయతీ కార్యదర్శికు అల్టిమేటం జారీ చేసిన స్థానిక ప్రజలు


పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జులై 25 ప్రభాత వార్త : పట్టణంలోని జనావాసాల మధ్యగల ఇబ్బంది కరంగా మారిన బార్ అండ్ రెస్టారెంటుపై 24 గంటలలోపు చర్యలు తీసుకోని పక్షంలో బార్‌అండ్ రెస్టారెంటుతో పాటు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్థానిక ప్రజలు స్పష్టంచేశారు. మంగళవారం ఈమేరకుమేజర్ గ్రామపంచాయతీకార్యాలయంలో కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు పలువురు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా స్థానికులు మాట్లా డుతూ దాదాపు నెలరోజుల కాలంగా బార్‌అండ్ రెస్టారెంటుపై చర్యలు తీసుకోవాలనికోరుతూ పలుమార్లు వినతిపత్రాలుఇస్తున్నా ఎవరూ స్పందించడంలేదన్నారు. ప్రజామోదం లేకుండాకేవలం వ్యాపారదృక్పదంతో బలవంతంగా ఎలాంటిసంస్థలుఏర్పాటు చేయడానికివీలుండదని అయితే ఇక్కడమాత్రం ప్రజలునిర్ధ్వందంగా వ్యతిరేకిస్తున్నా పట్టించుకోకుండా బార్‌అండ్‌రెస్టారెంటును నిర్వహిస్తుండటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాళ్ల ప్రసాద్, 9, 11వవార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, యం.రామాంజినేయులు తదితరులు ఉన్నారు.

# అర్హతున్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం

- జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపులో అధికారులు, ప్రజాప్రతినిధులు - సచివాలయం-5 పరిధిలో 510 మంది లబ్దిదారులకు సర్టిఫికేట్ల పంపిణీ


లబ్దిదారులకు సర్టిఫికేట్లు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఉరవకొండ, జులై 25 ప్రభాత వార్త : అర్హతున్న ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశమని ఎంపీడీఓ కె.వరలక్ష్మి, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, ఎంటీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జోగి వెంకటేష్, ఈఓ పీఆర్ అర్‌డీ పి.చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ అన్నారు. పట్టణంలోని సచివాలయం-5 వద్ద మంగళవారం జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపు జరుగగా వారు హాజరయ్యారు. ఈసందర్బంగా 510 మంది లబ్దిదారులకు వారు ఉచితంగా 11 రకాల సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడాలేనివిధంగా బృహత్తర కార్యక్రమానికి శ్రీకారంచుట్టి, అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రజల ఇంటి వద్దకేపంపి వారి అవసరాలకు తగ్గట్టుగా ఒక్కపైసా రుసుము వసూళు చేయకుండా సర్టిఫికేట్లు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అవినీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా, పారదర్శకంగా సంక్షేమ పథకాలను వర్తింపజేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, ఎంపీటీసీలు మంజుల, వన్నూరుసాబ్, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, వైసీపీ నాయకులు అంగదాల అంజి, జోగి భీమన్న, సచివాలయ గ్రేడ్-5 కార్యదర్శి మీనుగ పవన్‌కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ మీనుగ శంకరయ్య, వీఆర్‌ఓ భరత్ జ్యోతి, డిజిటల్ అసిస్టెంట్ ప్రీతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హేమలత, సర్వేయర్ రాందాస్‌నాయక్, ఏఎన్‌ఎం లక్ష్మి, మహిళా పోలీస్ అనితమ్మ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ మాకు కావాలి

- ఎంఈఓ, ఎమ్మార్వో, ఎంపిడిఓలకు వినతులు
- ప్రిన్సిపాల్‌కు అన్యాయం చేశారు.. విద్యార్థులు


తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అగళి, జులై 25 ప్రభాతవార్త : అగళి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్మీడియెట్‌కు చెందిన విద్యార్థులు అగళి ఎమ్మార్సి కార్యాలయానికి వచ్చి తహశీల్దారు జమానుల్లాఖాన్‌కు, ఎంఇఓ చంద్రశేఖర్‌నాయుడుకు, ఏఓ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందించారు. ప్రిన్సిపాల్ చక్రధర్ మాకు పాఠాలు బాగా బోదిం చేవారని, సివిక్స్ పాఠాలు బోదిస్తారని ప్రిన్సిపాల్‌ను సస్పెన్షన్ చేయడం మూలంగా మాకు పాఠాలు బోదించే వారు లేరని,కొందరు కుట్రపన్ని అనవసరంగా ప్రిన్సిపాల్‌కు ఇబ్బందులు కలిగించారిన విద్యార్థులు తెలిపారు. ప్రిన్సిపాల్‌పై ఎంక్వైరీకి వచ్చిన సమయంలో తమను బయటికి పంపకుండా గదిలోనే బందించకుండా 9వ తరగతికి చెందిన ఒకరిద్దరి పిల్లల అభిప్రాయం మేరకు ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవడం ఎంత వరకు సమంజసమని విద్యార్థులు వాలెంటీర్‌గా పాఠశాల నుంచి బయటికి వచ్చి ప్రిన్సిపాల్‌కావా లని నినాదాలు చేయడంతోపాటు వినతిపత్రం అందించారు. మధ్యాహ్న భోజన పథకంలో కానీ, పాఠాలు బోదించడంలో కానీ పాఠశాల ముందుందని అందుకు ప్రిన్సిపాల్ చక్రధర్‌పాత్ర ఎక్కువగా ఉందని విద్యార్థులు తెలిపారు. ఇంటింటికీపోయి ఆదర్శపాఠవాల ప్రాముఖ్యతనుగురించి విద్యార్థులను పాఠశాలలో చేర్పించడంతోపాటు పరిక్షల్లో మంచి ఫలితాలు వచ్చాయని, అందుకు ప్రిన్సిపాల్‌పాత్ర ఎంతోఉందన్నారు. ఇంటర్ మిడియెట్‌సెంటర్ కూడా వారి కృషివల్ల వచ్చిందన్నారు. సస్పెన్షన్‌నుఎత్తివేసి ప్రిన్సిపాల్‌కు న్యాయం చేయానలి, మాకు మా ప్రిన్సిపాల్ కావాలని నినాదాలు చేశారు. తహశీల్దారు జమానుల్లా ఖాన్, ఎంపిడిఓ నరేంద్రకుమార్, ఎంఈఓ ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు.

# స్వచ్చతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ నరేంద్రకుమార్

అగళి, జులై 25 ప్రభాతవార్త : స్వచ్చ సర్వేక్షన్, గ్రామీణ్ అనే కార్యక్రమం గురించి ఎంపిడిఓ నరేంద్రకుమార్ అగళి సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. బహిరంగంగా మల, మూత్ర విసర్జన చేయకుం డా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, వీధుల పరిశ ఉభ్రతను గురించి దోమల నివారణ గురించి తెలియజేయడం తోపాటు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని వ్యక్తిగత మరుగుదొడ్లు ఉంటే రోగాలు దరి చేరవని, స్వచ్చతకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

- ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయించిన విద్యార్థి సంఘాలు
- స్వచ్ఛంధంగా బంద్ పాటించిన ప్రైవేటు విద్యాసంస్థలు


బంద్ చేయిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జులై 25 ప్రభాత వార్త : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలన్న ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం ఏఐఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్, ఎస్‌ఎస్‌యూఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ఉరవకొండలో విజయవంతమైంది. ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్చంధంగా బంద్ పాటించగా ప్రభుత్వ విద్యాసంస్థలను ఆయా సంఘాల నాయకులు మూయించారు. ఈ సందర్బంగా ఏఐఎస్‌ఎఫ్ పట్టణ కార్యదర్శి చిరంజీవి, టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భరత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ,ఎస్సీ,ఎస్టీమైనార్టీ సంక్షేమ వసతిగృహాల్లో మౌళిక వసతులు మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. 3,4,5 తరగతుల విలీన ప్రక్రియ ఆపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి అరికట్టాలని డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలల్లో మధ్యాన్న భోజనపథకాన్ని పునరుద్ధరించాలని, పాఠ్యపుస్తకాలు ఉచితంగా సరఫరాచేసి ఖాళీగావున్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సులను రద్దుచేసి ఇదివరకటి తరహాలో మూడు సంవత్సరాలు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలని, సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని, మౌళిక వసతులు కల్పించాలని, ఖాళీగావున్న వార్డెన్లు, కమాటీ, వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలని, కేజీబీవీ విద్యాలయాల్లో అధ్యాపకుల పోస్టులు భర్తీచేసి విద్యార్థినులకు వస్తువులను సరఫరా చేయాలన్నారు. జీఓ నంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ నాయకులు భీమేష్, నాయకులు లెనిన్‌బాబు, రాజు, అశోక్‌కుమార్, బన్నీ, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచులు

- నిధులు వెంటనే ఖాతాలకు జమ చేయాలని డిమాండ్ చేసిన సర్పంచులు


ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న సర్పంచులు

మడకశిర టౌన్, జులై 25 ప్రభాతవార్త : గ్రామ పంచాయితీ సర్పంచులకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను వెంటనే తమ ఖాతాలకు జమచేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచులు సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. మంగళవారం మడకశిర మండల పరషత్ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి కవితా సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటుచేశారు. ఈ సమావేశం ప్రారంభమైన వెంటనే మండలంలోని గ్రామ పంచాయితీ సర్పంచులు అందరూ సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని అధికారులకు చెబుతూ బయటికి వెళ్లారు. మండల పరిషత్ కార్యాలయం ముందు సర్పంచులు కేటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ సర్పంచు నరసేగౌడ్, తిమ్మారెడ్డి, రంగనాథ్, రామాంజినేయులు తదితరులు మాట్లాడుతూ.. తాము గ్రామ పంచాయితీ సర్పంచులుగా ఎన్నికై దాదాపు రెండున్నర సంవత్సరాలు కావస్తుందని, అయితే కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీల అభివృద్ధికి విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ ఖాతాలకు జమ చేయకుండా విద్యుత్ చార్జీల పేరుతో 14, 15వ ఆర్థిక సంఘం నిధులను వాటికి జమ చేయడం, పంచాయితీలకు మంజూరైన గ్రాంట్లు సైతం నేటికీ ఒక్క పైసా రాకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీలలో ప్రజలు తమను నమ్ముకున్న ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించారని దీతో ప్రజలకు సేవచేయాలనే భావించి తాము గత రెండున్నర సంవ్సతరాల నుంచి నోరు మెదపకుండా లక్షలాది రూపాయలు అప్పులు చేసిన ప్రజలకు తాగునీటి సౌకర్యం గల బోర్ల మరమ్మత్తులు, మురికి కాలువల శుభ్రం చేయించడం, గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా అవసరమైన బ్లీచింగ్ పౌడర్ వేయించడం తదితర పనులు చేయిస్తున్నామని అయితే తాము వీటి కోసం బయట వ్యక్తులతో లక్షలాది రూపాయలు అప్పుడు చేసి దానికి వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక మండల స్థాయి అధికారులు గ్రామాల్లో పర్యటిస్తే సర్పంచులకు కనీసం గౌరవం కూడా ఇవ్వడం లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయితీలకు విడుదల చేసిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు వెంటనే తమ ఖాతాలకు జమ చేయాలని గ్రామ పంచాయితీల అభివృద్ధికి వివిధ రకాల గ్రాంట్‌లు సైతం గతంలో ఏ విధంగా అయతే అప్పటి ప్రభుత్వాలు పంచాయితీలకు కేటాయిస్తున్న ఆ తరహాలో నిధులు కేటాయించాలని లేకపోతే ఇక నుంచి గ్రామాలలో తాము ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు చేయడం జరగదని సర్పంచులు పేర్కొన్నారు. మంచి నీటి పథకాల బోర్లు సైతం చెడిపోయిన తాము మరమ్మత్తులు చేయడం జరగదని ప్రజలను మండల పరిషత్‌కార్యాలయం వద్దకు పంపిస్తామని సర్పంచులు పేర్కొన్నారు. గతంలో ఏప్రభుత్వాలు ఇలా వ్యవహరించలేదని కావున ఈ విషయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే సర్పంచులు నిధులు తమకు అందించి పంచాయితీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడనహల్లి సర్పంచు పుట్టమ్మ, సర్పంచు రామాంజినేయులు, హరే సముద్రం సర్పంచు కరియన్న, ఆర్.అనంతపురం సర్పంచు అంజినమ్మ, చత్రం సర్పంచు చెన్నయ్య, ఆమిదాల గొంది సర్పంచు గీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనకు నిరసనగా సిపిఐ క్యాండిల్ల ప్రదర్శన


డా॥బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం కూడలిలో సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన క్యాండిల్ల ప్రదర్శన

ఉరవకొండ, జులై 25 ప్రభాతవార్త : మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి వీడియోలు తీసి సామూహిక అత్యాచారాలను పాల్పడటాన్ని నిరశిస్తూ మంగళవారం సాయంత్రం ఉరవకొండ పట్టణంలో సీపీఐ పార్టీ క్యాండిల్ల ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్బంగా పార్టీ తాలుకా కార్యదర్శి జి.మల్లికార్జున మాట్లాడుతూ గత మూడు నెలలుగా మణిపూర్‌లో రెండు జాతుల మధ్య జరుగుతున్న ఘర్షణలను కట్టడి చేయడంలో ఆ రాష్ట్రంతోపాటు, కేంద్రంలో అధికారంలోవున్న ప్రభుత్వాలు విఫలం కావడంవల్ల దాదాపు 140 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని మహిళలపై దాడులు, అత్యాచారాలు చోటు చేసుకున్నాయన్నారు. యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకునేలా జరిగిన అమానవీయ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో బయటకు వచ్చేంతవరకు ప్రభుతా ్వలకు తెలియకపోవడం దారుణమన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులు సర్వసాధారణమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దారుణానికి ఒడిగట్టిన నిందితులను కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నరాయుడు, సుల్తాన్, తలారి మల్లికార్జున, హనుమంతు, వన్నూరమ్మ, తోపుదుబండ్ల సంఘం నాయకులు చక్రధర్, సీపీఎం నాయకులు జ్ఞానమూర్తి, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మూడు ఆవుల చోరీ

రామగిరి, జులై 25 ప్రభాతవార్త : మండలంలోని మక్కినవారిపల్లి గ్రామంలో సోమవారం రాత్రి మూడుఆవులు చోరీకి గురయ్యాయి. గ్రామానికి చెందిన కడియాల ఆనంద్, లక్ష్మీదేవిలకు చెందిన ఆవులు పశువులపాకలో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో ఊరిబయట వరకు నడిపించుకుని వెళ్లి ఆ తర్వాత వాహనంలో తీసుకుని వెళ్లినట్లు బాధితులు తెలిపారు. పాలుపిండే ఆవులను దొంగలించుకుని వెళ్లడంతో కోల్పోయామని వారు వాపోయారు. ఆనంద్‌కుచెందిన ఒకటి, లక్ష్మీదేవిలకుచెందిన రెండు ఆవులను ఎత్తుకెళ్లారు. వీటి విలువ ఒక్కొక్కటికీ రూ.35వేల ఉంటాయని బాధితులు తెలిపారు. దీనిపై రామగిరి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష

గుత్తి, జులై 25 ప్రభాతవార్త : సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా అవసరమైన లబ్దిదారులకు సర్టిఫికెట్లను కాలయాపన లేకుండా అందచేస్తామని మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్‌పర్సన్లు వరలక్ష్మి, పద్మలతారెడ్డిలు పేర్కొన్నారు. గుత్తి పట్టణంలోని 10వ సచివాలయం పరిధిలో 14,21 వార్డుల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 662 మంది కులధృవీకరణ, 623 మందికి ఆదాయ ధృవీకరణపత్రాలను అందచేశారు. దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి సర్వే చేయించి సర్టిఫికెట్లు అందచేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు సుజాతమ్మ, వాల్మీకి శివరాం, ఇన్‌చార్జ్ అన్సర్, సులోచన, నజీర్, సచివాలయం కన్వీనర్లు ప్రకాష్, వేణు, హేమలత, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.


సర్టిఫికెట్లను అందచేస్తున్న దృశ్యం

# గుత్తిలో కొలువైన పీర్లు


పీర్ల కొలువైన దృశ్యం

గుత్తి, జులై 25 ప్రభాతవార్త : మొహరం పండుగను పురస్కరించుకని గుత్తిలో మంగళవారం ఆయా పీర్ల చావిడిల్లో పీర్లు కొలువయ్యాయి. ప్రధానంగా భారీ ఇమాం, పగ్గాలపీరు, అలి అక్బర్, గొడ్డుపీరు. తదితర మకానాల్లో పీర్లను కూర్చోబెట్టారు. ఈ సందర్బంగా భక్తులు చక్కెర చదివించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ వెంకటరామిరెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# విద్యాసంస్థలు బంద్


విద్యాసంస్థలను బంద్ చేస్తున్న దృశ్యం

గుత్తి, జులై 25 ప్రభాతవార్త : పట్టణంలో మంగళవారం టిఎన్ఎస్ఎఫ్, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేయించారు. విద్యా రంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని నాయకులు విమర్శించారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు కనీస వసతులు కరువయ్యాయని వారుఆరోపించారు. ఈకార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నియోజకవర్గం కార్యదర్శి వెంకటనాయక్, లక్ష్మీప్రసాద్, శ్యాంబాబు, ఇస్మాయిల్, రామాంజి, టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి సూరి, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తికోటను పర్యాటకపరంగా అభివృద్ధి చేయాలి


నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, జులై 25 ప్రభాతవార్త : 2 వేల సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన గుత్తికోటను పర్యాటకపరంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని రాయలసీమ విమోచన సమితి అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కోటలో మాట్లాడుతూ కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన ప్రహరీతో పాటు 101 బావులు, భవనాలు కలిగిన కోటను ప్రభుత్వం చారిత్రక సంపదగా గుర్తించి బావితరాలకు తెలియచెప్పేలా రూపొందించాలన్నారు. రోప్‌వే, కాటేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, జ్ఞానేశ్వర్‌రెడ్డి, చెన్నకేశవులు, అమర్‌నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత


ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

గుత్తి, జులై 25 ప్రభాతవార్త : గుత్తి మున్సిపల్ పరిధిలోని ఆర్‌ఎఫ్‌కు చెందిన గార్డు శేఖర్ కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందిస్తూ మిత్రులు తమ ఔదర్యాన్ని చాటుకున్నారు. మంగళవారం క్రాంతికుమా ర్, రమేష్, కృష్ణ, ఖాదర్, తదితరులు మృతుని భార్య కవితకు 40 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా వుంటామని వారు హామి ఇచ్చారు.

# ఈనెల 27న కిసాన్ సమృద్ధి కేంద్రాలను ప్రారంభించనున్న ప్రధాని


బిజెపి చంద్రశేఖర్

మడకశిర జులై 25 ప్రభాతవార్త; ఈనెల 27న కేంద్ర ప్రభుత్వం తరపున రైతుల కోసం వినూత్నంగా చేపట్టిన కిసాన్ సమృద్ధి కేంద్రాలు ప్రారంభమవుతాయని రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ మరియు రాష్ట్ర మార్కెట్ యార్డ్ రైతు భరోసా కేంద్రాల కన్వీనర్ ఎస్.చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని ఈనెల 27 వతేదీన ప్రధానమంత్రి నరేంద్రమోడీ మొదటగా రాజస్థాన్‌లో ప్రారంభిస్తారని అన్నారు. ఈసందర్భంగా దేశవ్యాప్తంగా 2.8లక్షల పైగా ఎరువుల దుకాణాలు ఉన్నాయని వాటన్నింటిని ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా 2023 సంవత్సరం గడువులోగ మార్చడం జరుగుతుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాల ప్రత్యేకత ఏమనగా సాధారణంగా రైతులు వ్యవసాయానికి సంబంధించిన అన్ని పనిముట్లు మరియు ఇతర సేవలను ఒకే చోట పొందడానికి వీలులేని పరిస్థితుల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అందువల్ల ఈ కేంద్రాల ద్వారా జిల్లా, మండలం,గ్రామలలోని ఎరువుల దుకాణాలను ఆదర్శ ఫర్టిలైజర్ రిటైల్ దుకాణాలుగా మార్చుతుందని అవసరమైతే కొత్తవాటిని ఏర్పాటు చేసి నాణ్యమైన ఎరువులు విత్తనాలుమరియు పురుగుల మందులు ఇతర పనిముట్లు సరసమైన ధరలకు అందించడం జరుగుతుందని విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు.మన జిల్లా వ్యాప్తంగా 97 ఎరువుల దుకాణాలకు ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఎన్నిక కావడం జరిగిందని అన్నారు. ఈనెల 27వతేది ఉదయం 10గంటలకు ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాల వద్ద జరిగే ప్రారంభోత్సం కార్యక్రమం మరియు రైతులను ఉద్ధేశించి నరేంద్రమోడి ప్రసంగిస్తారని ఈసందర్భంగా రైతులు రైతు సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఈకార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే మా లక్ష్యం

- శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా


సిబ్బందితో మాట్లాడుతున్న దృశ్యం

ధర్మవరం,జులై 25, ప్రభాతవార్త: పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే మా లక్ష్యం అని శానిటరి ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కమిషనర్ బండి శేషన్న ఆదేశాల మేరకు వారానికి పట్టణంలో రెండు రోజులు సాగిన్ జరుగుతుందని వారు తెలిపారు. అదేవిధంగా శానిటరీకి సంబంధించినటువంటి అన్ని మందులు లిక్విడ్ పూర్తిగా స్టాక్ ఉన్నాయని తెలిపారు. ఈ విషయంలో ఎవరికి ఎటువంటి సందేహం అవసరం లేదని తెలిపారు. ప్రతి రోజు మాస్టర్ పనివేళలో పరికరాలతో పాటు మందులు కూడా మేస్త్రీల ద్వారా పంపిణి చేస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా కాలువలు డ్రైనేజీల వద్ద అపరిశుభ్రంగా ఉంటే మాకు పిర్యాదు చేసిన వేంటనే, మా సిబ్బంది ద్వారా సమస్యను పరిష్కరిస్తూన్నామని తెలిపారు. పట్టణ ప్రజలు కూడా ఎక్కడ పడితే అక్కడ చత్త వేయరాదని, అలి వేస్తే కాలువలు, పెద్ద కాలువలు మురికి నీరు వెళ్లకుండా రోడ్డపైకి వచ్చే అవకాశం ఉందన్నారు. శానిటరీ విభాగంలో ఏ సమస్య అయినా ఎదురైతే స్థానిక సచివాలయంలో కానీ మున్సిపాలిటిలో గానీ నేరుగా పిర్యాదు చేయవచ్చునని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ సదస్సుకు జెసికి ఆహ్వానం



జెసి ప్రభాకర్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, జూలై 25 ప్రభాతవార్త**

ఈ నెల 30వతేదీన అనంతపురంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ముస్లిం మైనార్టీ, నూర్‌బాష సంఘం (దూదేకుల) ఆధ్వర్యంలో జరుగు మైనార్టీ సదస్సుకు హాజరు కావాలని తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డిలను వారు ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్‌సాలార్‌బాష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్‌మోద్దిన్, జిల్లా టిడిపి మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి బాబాఫకృద్ధిన్‌వలి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎస్‌ఎం బాష, కార్యనిర్వాహక కార్యదర్శి రజాక్, జిల్లా టిడిపి నాయకులు తాజ్, హాజివలి, తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మున్సిపల్‌వైస్‌చైర్మన్ అబ్దుల్‌రహీం, అనంతపురం జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు వై.హనీఫ్‌బాష, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్దుల్‌రజాక్, జిల్లా మైనార్టీ సెల్ గౌస్‌బాష, షకీర్, టిఎన్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు అమాన్, 26వవార్డు కౌన్సిలర్ షెక్షావలి, 23వవార్డు కౌన్సిలర్ హుస్సేన్‌బాష, తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## యాడికిలో జగనన్న సురక్ష కార్యక్రమం

**యాడికి, జూలై 25 ప్రభాతవార్త**



దృవీకరణపత్రాలను అందచేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం సచివాలయం-4 ద్వారా దాదాపు 11 రకాల దృవీకరణపత్రాలను ఎటువంటి రుసుము లేకుండా పొందవచ్చున్నారు. ఇందులో భాగంగా అర్జిదారులు పెట్టుకున్న వివిధ రకాల దృవీకరణపత్రాలను మండల నాయకులు, అధికారుల చేతుల మీదుగా లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ బాలమ్మ, ఇఒ ఎర్రిస్వామి, సర్పంచు పందు అనురాధ, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసి బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, కోటి వెంకటరాముడు, వార్డు మెంబర్లు గుంత తిరుపతి, బాలపెద్దయ్య, మేకల రామచంద్ర, సతీష్‌నాయుడు, పందు శ్రీరాములు, పామిశెట్టి నాగరాజు, కోట చౌదరి, చిట్టెంరెడ్డి బాలరెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జోగి రమేష్‌పై ఘాటు విమర్శలు చేసిన కదిరి శ్రీకాంత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జూలై 25 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న కదిరి శ్రీకాంత్‌రెడ్డి

మంత్రి జోగి రమేష్‌పై జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి ఘాటుగా విమర్శలు చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌పై ఒక్క కేసు కూడా లేదని, అదే మంత్రి జోగి రమేష్‌పై 17 కేసులు వున్నాయన్నారు. అది ప్రజలందరికి తెలుసన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా పనిచేస్తూ సభ్యసమాజంలో ప్రజలకు ఒక మంచి సందేశం అందించాలే తప్ప ఓటమి భయంతో జనసేన అధ్యక్షునిపై పెళ్లిళ్ల ప్రస్తానం తెస్తున్నారని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మెప్పు కోసమే జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌పై విమర్శలు చేస్తున్నారని ముందు మీ సీటు మీరు కాపాడుకోవాలని పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు మానుకుని ప్రజలకు సేవ చేయాలని కదిరి శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌పై మరోమారు విమర్శలు చేస్తే జన సైనికులు ఊరుకోరని ఆయన హెచ్చరించారు.

## ఆర్డీటి ఆధ్వర్యంలో మొక్కల పెంపకం



మొక్కలు నాటుతున్న దృశ్యం

**యాడికి, జూలై 25 ప్రభాతవార్త**

మండలంలోని కోనఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఆర్డీటి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పర్యావరణ, సమతుల్యతను సంరక్షించేవి చెట్లు మాత్రమేనని, అందులో భాగంగానే మొక్కలు నాటే వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆర్డీటి సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటి టెక్నికల్ అసిస్టెంట్ డైరెక్టర్ మురళీనాథ్, సెక్టార్ టీం లీడర్ నరసింహులు, ఎస్‌ఎంఎస్ కిషోర్‌కుమార్‌నాయక్, ప్రభుత్వ ఉపాధ్యాయులు, కోనఉప్పలపాడు, ఓబులాపురం గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పలు సచివాలయ భవనాలు ప్రారంభోత్సవం



సచివాలయం భవనం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**పుట్లూరు, జూలై 25 ప్రభాతవార్త**

మండలంలోని చెర్లోపల్లి, మడ్డిపల్లి, కుమ్మనమల, మడుగుపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, వైసిపి విలేజ్ క్లీనిక్ భవనాలను మంగళవారం ప్రభుత్వ విద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం మన జగనన్న పాలనలో చేస్తున్నామన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా గ్రామ సచివాలయంలో సేవలు పొందు తున్నారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యోగానందరెడ్డి, ఎంపిపి రాఘవరెడ్డి, నాయకులు వెంకటరామిరెడ్డి, నాగార్జునరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామవాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైళ్లు ఆపాలని ఎంపి తలారి రంగయ్యకు వినతి



ఎంపి రంగయ్యకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**యాడికి, జూలై 25 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు రైల్వేస్టేషన్‌లో ధర్మవరం ఎక్స్‌ప్రెస్, ఎగ్మోర్ రైళ్లు ఆగేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ లయన్స్‌క్లబ్ సభ్యులు మంగళవారం ఎంపి తలారి రంగయ్యకు వినతిపత్రం అందచేశారు. అదేవిధంగా గుంతకల్లు డిఆర్‌ఎంను కలిసి వినతిపత్రం అందచేశారు. దీనిపై డిఆర్‌ఎం సానుకూలంగా స్పందిస్తూ ఉన్నతాధికారులకు అందచేసి రైళ్లు ఆగేలా తగు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు లయన్స్‌క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగయ్య, రవి, ప్రసాద్, సత్యనారాయణ, రవికుమార్‌రెడ్డి, ప్రసాదు, రామకృష్ణ, జయరామిరెడ్డి, షెడ్ హాజి, గఫారియాషాను, శేషానందరెడ్డి, ఇస్మాయిల్, లక్ష్మినారాయణ, లియో ప్రవీణ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంకల్పపై అవగాహన



స్వచ్ఛ సంకల్ప గోడపత్రికలను అతికిస్తున్న స్వచ్ఛ భారత్ సిబ్బంది

**నల్లచెరువు, జూలై 25, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో పంచాయతీ సెక్రటరీ వసుంధర, గ్రామ సర్పంచ్ పంచరత్నమ్మ ఆధ్వర్యంలో మంగళవారం సంకల్పంపై స్వచ్ఛ భారత్ సిబ్బంది గోడపత్రికలను అతికించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ వసుంధర మాట్లాడుతూ గ్రామంలోని పురవీధులు పరిశుభ్రంగా ఉండాలని, స్వచ్ఛ సంకల్పతో స్వచ్ఛ భారత్ సిబ్బందికి, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్త వేరువేరుగా గ్రామంలో ఏర్పాటు చేసిన చెత్త కుండీలలో బుట్టలు ద్వారా తీసుకెళ్ళి వారి వీధులలో ఏర్పాటు చేసిన చెత్త కుండాలలో చెత్త వేయ్యాలని, ప్రజలకు సీజనల్ వ్యాధులు భారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి బయటా శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. అదేవిధంగా స్వచ్ఛ కార్మికులు మాట్లాడుతూ 10 నెలలుగా వేతనం రాలేదని, కుటుంబం పూట గడవడానికి ఇబ్బందులకు గురవతున్నామన్నారు. జీతభత్యాలు లేకున్నా కూడా పట్టువిడవకుండా గ్రామాలను పరిశుభ్రం కోసం పాటుపడుతున్నామన్నారు. స్వచ్ఛ కార్మిలకు ఉద్యోగ భద్రత, ఇతర అవకాశాలు కల్పించాలని వారు కోరారు. పై అధికారులు స్పందించి మా కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

## ఘనంగా వైసిపి నాయకులు శ్రీధర్‌రెడ్డి జన్మదినం

**నల్లచెరువు, జూలై 25, ప్రభాతవార్త:**





శ్రీధర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న మండల వైసిపి నాయకులు

మండల కేంద్రానికి చెందిన సీనియర్ వైసిపి నాయకులు శ్రీధర్‌రెడ్డి జన్మదినం స్థానిక బస్టాండ్ సమీపంలో టైలర్ రామాంజి షాప్ నందు మండల వైసిపి నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసిపి నాయులు నాసునరసింహులు, రాష్ట్ర పాలయేకరి డైరెక్టర్ ఏనుగొండ దశరథ రామయ్య నాయుడు, కల్లిపల్లి శ్రీనివాసులు, జి. లక్ష్మీపతిరెడ్డి, టైలర్ రామాంజి, నవాజ్, రఫీ, అల్లపల్లి రామాంజినేయులు, ఎంఆర్ అంజినప్ప, మాజీ ఎంపటిసి రామాంజినేయులు, భాస్కర్‌నాయుడు, శేఖర్‌రెడ్డి, ముక్క రామాంజినేయులు, పూలకుంట అంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిలో చోరీ



విచారణ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

**నంబులపూలకుంట, జూలై 25, ప్రభాతవార్త**

మండల పరిధిలోని రెడ్డివారిపల్లిలో తెల్లవారుజామున పుల్లారెడ్డి ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు ఛోరీకి పాల్పడ్డారు. అదే గ్రామానికి చెందిన పాపిరెడ్డి తన ద్విచక్రవాహనాన్ని పార్కింగ్ చేయడానికి వెళుతుండగా పుల్లారెడ్డి ఇంటి తలుపులు పగిలి ఉండటం గమనించి ఇంటి యజమాని పుల్లారెడ్డికి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న యజమాని పుల్లారెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని విఛారణ చేపట్టారు. ఈ ఛోరీలో మొత్తం రూ. 3.5 లక్షల నగదు, బంగారు కమ్మలు, ఉంగరాలు దొంగతనమైనట్లు ఇంటి యజమాని పుల్లారెడ్డి పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది.

## సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమం



దృవీకరణపత్రాలను అందచేస్తున్న దృశ్యం

**యల్లనూరు, జూలై 25 ప్రభాతవార్త**

సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని ఎంపిడిఒ వీర్రాజు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గొడ్డుమర్రి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గతంలో సర్టిఫికెటు కావాలంటే మండల కేంద్రంలోని కార్యాలయాల చుట్టూ తిరిగేవారని అలా కాకుండా ఇప్పుడు ఆయా గ్రామాలకే అధికారులు వచ్చి 11 రకాల ఉచిత సర్వీసులను అందిస్తున్నారన్నారు. అనంతరం అధికారులు 275 మంది అబ్దిదారులకు ఉచితంగా దృవీకరణపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ శ్వేత, ఇఓఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, సర్పంచు నాగరాజు, ఏపిఒ షబ్బీర్‌బాష, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వార్డు వాలెంటీర్ ఆత్మహత్య



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి

**కదిరి, జులై 25 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని కుటాగులలోని 36వ వార్డు వాలెంటీర్ అశ్విని మంగళవారం ఆత్మహత్య హత్యకు పాల్పడ్డారు. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు కుటుంబ సభ్యుల మధ్య నెలకొన్న వివాదంతో వాలెటీర్ అశ్విని ఇంటిలో ఎవరూ లేని సమయంలో వాస్మాల్ తాగి ఆత్మహత్యకు పాల్పడింద న్నారు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందిందని తెలిపారు. అశ్విని 9 నెలల గర్భవతి కావడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**ఎమ్మెల్యే పరామర్శ :** వాలెంటీర్ అశ్విని మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డికి మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మరణానికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**కుటుంబ సభ్యులను పరామర్శించిన వజ్ర :** బిజెపి జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రికి చేరుకుని వాలెంటీర్ మృతదేహాన్ని సందర్శించి, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## విద్యా సమస్యలు పరిష్కరించాలి



మానవ హారంగా ఏర్పడిన విద్యార్థులు, సంఘం నాయకులు

**కదిరి, జులై 25 ప్రభాతవార్త**

విద్యా పరంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఎఐఎస్‌ఎఫ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కదిరిలో విద్యా సంస్థలు బంద్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని కాలేజ్ సర్కిల్‌లో విద్యార్థులు సంఘం నాయకులు మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారిన విమర్శించారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తుంగలో తొక్కారని విమర్శలు గుప్పించారు. విద్యా సమస్యలు పరిష్కరించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హేమంత్, కిషోర్, సాయికిరణ్, గణేష్, వినోద్, కుమార్, సాయి, అర్జున్, తరుణ్‌తేజ్, సుమంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రను జయప్రదం చేయాలి



మహిళల పోరు యాత్ర కరపత్రికలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కదిరి, జులై 25 ప్రభాతవార్త**

హింసపై మహిళల పోరు యాత్ర పేరుతో అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని మహిళా సంఘం నాయకురాళ్లు సిఐటియు నాయకులు తెలిపారు. మంగళవారం పట్టణంలో బస్సు యాత్రకు సంబంధించిన కరపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శుక్రవారం కదిరికి వస్తున్న బస్సు యాత్రను పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. దేశంలో మహిళలపై చిన్నారులపైన రోజురోజుకు హింసాత్మక సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందని విమర్శించారు. కేంద్రప్రభుత్వం బాధ్యతా రహితంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో శాంతిభాయి, ఆదిలక్ష్మి, సుశీల, నాగమణి, లక్ష్మమ్మ, నారాయణమ్మ, హేమావతి, సిఐటియు నాయకులు జగన్‌మోహన్, రామ్మోహన్, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

**ఓబుళదేవరచెరువు, జూలై 25, ప్రభాతవార్త**



ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తున్న నాయకులు

నవరత్నాలు పేదలందరికి ఇల్లు కార్యక్రమంలో నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను వేగవతం చేయాలని వైసిపి నాయకులు లబ్ధిదారులను కోరారు. మంగళవారం మండల పరిధిలోని అల్లాపల్లి సచివాలయ పరిధిలో సర్పంచ్ మాకం వెంకట రమణప్ప, వైసిపి మండల కన్వీనర్ రాజునాయుడు, మండల పరిశీలకులు భాస్కర్‌రెడ్డి, జడ్పిటిసి దామోదర్‌రెడ్డి, అగ్రి బోర్డు చైర్మెన్ లక్ష్మిరెడ్డి, నాయకులు ఆనంద్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఎద్దుల హనుమంతరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డిలు గృహ నిర్మాణాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల లేని వారు ఉండకూడదన్న లక్ష్యంతో జగనన్న గృహ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. లబ్ధిదారులు అందరూ ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం వద్ద నిధులు పుష్కలంగా ఉన్నాయని వివిధ దశలలో నిర్మాణంలో ఇళ్ల బిల్లులు చెల్లించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని వివరించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ హరిప్రకాష్‌రెడ్డి, సచివాలయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా నగదు అందజేత



వైఎస్ఆర్ బీమా నగదు అందచేస్తున్న మాజీ జెడ్‌పిటిసి వెంకట రామిరెడ్డి

**యాడికి, జూలై 25 ప్రభాతవార్త**

మండలంలోని బోగాలకట్ట గ్రామంలో ఆదివారం బోయగడ్డ భాస్కర్ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. బోయగడ్డ భాస్కర్ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం కింద అంత్యక్రియల కోసం 10 వేల రూపాయలను మంగళవారం మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, నగరూరు సర్పంచు రుక్మానందరెడ్డి, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ అమర్‌నాథ్‌రెడ్డి, వాలంటీర్ ఆధ్వర్యంలో భాస్కర్ భార్య బోయగడ్డ సంజమ్మకు అందచేశారు.

## మృతుల కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే దుద్దుకుంట



చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అమడగూరు, జూలై 25 ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పర్యటించి గత కొన్ని రోజుల క్రితం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన గిడ్డన్న, కొలిమిరోళ్లపల్లి గ్రామానికి చెందిన టి.ఆదినారాయణ, కొత్తపేట గ్రామానికి చెందిన బంగారు లక్ష్మినారాయణ, మలకవారిపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు ఇటీవల మృతిచెందడంతో మృతుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందచేశారు. అనంతరం తుమ్మల గ్రామానికి చెందిన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్‌పిటిసి కవితశంకర్‌రెడ్డి, ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, ఎస్ఐ వెంకటనారాయణ, సర్పంచులు షబ్బీర్‌బాష, ఆదినారాయణ, రంగారెడ్డి, ఎంపిటిసి పెద్దప్పయ్య, మండల బూత్ కన్వీనర్ డి.నరసింహారెడ్డి, పోలీసు సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనపై మోది దిష్టి బొమ్మ దగ్ధం



దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న సిపిఐ శ్రేణులు

**ఓబుళదేవరచెరువు, జూలై 25, ప్రభాతవార్త**

మణిపూర్‌లో మహిళలపై అత్యాచారాలు, నగ్నంగా ఊరేగింపు తదితర హింసాత్మక ఘటనలు జరుగుతున్నా అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు విమర్శించారు. సిపిఐ పార్టీ దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం కదిరి- హిందూపురం ప్రధాన రహదారిపై స్థానిక బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో క్రిస్టియన్ మతానికి చెందిన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. 79 రోజులుగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసకు వందలాది మంది అమాయకులు బలైపోతున్నా, అనేక హింసాత్మక సంఘటనలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వాటిని అరికట్టేందుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం దారుణం అన్నారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్రమోది రాజీనామా చేయలాని డిమాండ్ చేశారు. ప్రజలు 2024లో బిజెపిని ఇంటి సాగనంపాలన్నారు. అనంతరం నరేంద్రమోది దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి చలపతి, సహాయ కార్యదర్శి సుధాకర్, నాయకులు గంగులప్ప, రవి, రమణ, రామచంద్ర, గంగరాజు, నాగరాజు, అంజినప్ప, అంజినమ్మ, అస్మా, లక్ష్మి, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం

**అమడగూరు, జూలై 25 ప్రభాతవార్త**



విద్యా సంస్థలను బంద్ చేయించిన దృశ్యం

మండల వ్యాప్తంగా విద్యాసంస్థలను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నల్లజోడు పవన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు అవుతున్నా ఇచ్చిన హామీలను అంధకారంలోకి నెట్టుతూ విద్యావ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని కొనసాగించాలని, ప్రభుత్వమే ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయాలని, ప్రభుత్వ విద్యాలయాల్లో ఖాళీగా వున్న 5 వేల ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసి ప్రతి యూనివర్సిటీకి వంద కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు హేమంత్, కిషోర్, సాయికిరణ్, పట్టణ నాయకులు గణేష్, వినోద్, కుమార్, సాయి, అర్జున్, తరుణ్‌తేజ్, సుమంత్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బటన్ నొక్కడం తప్ప..
## అభివృద్ధి జగన్‌కి చేతకాదు



కరపత్రాను పంపిణీ చేస్తున్న తెలుగుయువత నాయకులు

**నల్లమాడ జూలై 25 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, సంక్షేమ ముసుగులో ప్రభుత్వం అర్భాటం చేయడం తప్ప ప్రజలకు అదనంగా లబ్ది చేకూర్చింది ఏమి లేదని, బటన్ నొక్కడం, ఫోటో దిగడం తప్ప ముఖ్యమంత్రి జగన్‌కు అభివృద్ధి చేయడం చేతకాదని మండల కన్వీనర్ మైలేశంకర, మండల తెలుగుయువత అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డిలు పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ ప్రకటించిన మీషన్ రాయలసీమ మేనిఫెస్టో కరపత్రాలను మండల తెలుగుయువత ఆధ్వర్యంలో మంగళవారం నల్లమాడలో పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గత నాలుగేళ్ళ జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, నమ్మి ఓట్లు వేసిన వారికి నరకం చూపిస్తున్నారని, జగన్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాల తీసిందని అప్పులు తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వెనుక బడిన రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు అన్నదాత, యువగళం నిధి, బీసి రక్షణ చట్టం, ఇటింటికి తాగునీరు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని అదికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుట్టినాగభూషణం నాయుడు, ఓబిరెడ్డి, ఐటీడీపీ నాయకులు పవన్‌కుమార్, తెలుగుయూత్ నాయకులు మైలేహరి, మహేశ్వర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, సూర్యనారయణ, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 8 మంది బైండోవర్

**యల్లనూరు, జూలై 25 ప్రభాతవార్త**

మండలంలోని బొప్పేపల్లి గ్రామానికి చెందిన ఒక వర్గం వారిని మంగళవారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గతంలో గ్రామంలో గొడవల దృష్ట్యా వారిని బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

